కాల్వలు పూడ్చితే చర్యలు తప్పవు

- ఐబీ డీఈ రాందాస్
- ఎస్సారెస్పీ కాల్వను పూడ్చిన వారిపై కేసు

నెల్లికుదురు, మార్చి 4 : రైతులకు సాగు నీరు అందించే ఎస్సారెస్పీ కాల్వలను పూడ్చితే కఠిన చర్యలు తప్పవని ఐబీ డీఈ రాందాస్ హెచ్చరించారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఎస్సారెస్పీ కాల్వను కొంతమంది పూడ్చివేశారని, దీంతో రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ఐబీ డీఈకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం డీఈ ఘటన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొర్రూరు మండలం పత్తెపురం, పోలేపల్లి, చంద్రుతండాల మీదుగా బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలోని వ్యవసాయ భూములకు ఎస్సారెస్పీ జలాలను అందించే డీబీఎం 49 6ఎల్ కాల్వను ఎస్కే పాషా, బుద్దారపు రవి, వెంకటయ్యలు మట్టితో పూర్తిగా పూడ్చేశారు. సంఘటన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలం, రైతులకు సాగునీళ్లు అందించే కాల్వను పూడ్చిన రైతులకు ఒక్కరోజు సమయం ఇచ్చి ఆ ఒక్కరోజులో పూడ్చిన కాల్వను పునరుద్ధరించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎస్సారెస్పీ కాల్వను పూడ్చిన ఆ ముగ్గురిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతోపాటు సంఘటన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన అధికారిని దూషించినందుకుగాను బీ రవిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు డీఈ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సుష్మా, తొర్రూరు మండల ఏఈ శశికుమార్ పాల్గొన్నారు.

ఎండిన వరిపంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్, ఎంసీపీఐయూ నాయకులు

ఎండిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

కేసముద్రం, మార్చి 4 : మండలంలోని ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాట్రపల్లి, ఇంటికన్నే, పెనుగొండ గ్రామాల మధ్య సుమారు 4కిలోమీటర్ల మేర ప్రవహించే వట్టి వాగు పరిధిలో ప్రస్తుతం గోదావరి జలాలు రాక పంటలు ఎండిపోతున్నవి. నీరు లేక ఎండుతున్న పంటలను మంగళవారం బీఆర్ఎస్, ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వట్టి వాగుకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పంటలు ఎండుతున్నాయని ఆరోపించారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. పంటలను పరిశీలించిన వారిలో మంచాల యాకరాజ్యం, సంకు శ్రీనివాస్‌రెడ్డి, కంచ వెంకన్న, ఎల్లబోయిన సారయ్య, అంకిరెడ్డి యాకయ్య, గంట చిన్నవీరయ్య, బొల్లోజు రామ్మోహనాచారి తదితరులు ఉన్నారు.

గాయపడిన రవి, అనిత, కమిలి

మద్యం మత్తులో భక్తులపైకి వాహనం

- వేములవాడ రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో సంఘటన
- ముగ్గురు భక్తులకు తీవ్ర గాయాలు

వేములవాడ, మార్చి 4: వేములవాడ రాజన్న దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ పార్కింగ్ స్థలంలో నిద్రిస్తుండగా మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవర్ ఒక్కసారిగా మీదికి వెళ్లడంతో ముగ్గురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. నెల్లికుదురు మండలం నల్లగుట్ట తండ గ్రామానికి చెందిన కమిలి, అనిత, రవి ఆదివారం వేములవాడ చేరుకున్నారు. 30 మంది బంధువులతో వచ్చిన వీరు సోమవారం స్వామివారి దర్శించుకున్న అనంతరం రాత్రి సమయంలో శివార్చన వేదిక సమీపంలోని రాజన్న ఆలయ అధికారులు వేసిన చలువ పందిళ్ల వద్ద సేద తీరారు. సుమారు 12 గంటల ప్రాంతంలో కారు ఒక్కసారిగా నిద్రిస్తున్న వారిపైకి వెళ్లడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అనితకు తొంటి, మోకాలు ప్రాంతంలో ఎముకలు విరిగాయి. కమిలికి నడుము ప్రాంతంలో తీవ్ర గాయం అయింది. రవి తలకు తీవ్ర గాయం కాగా రెండు చెవుల నుంచి రక్తం బయటకు వచ్చినట్లు బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై మారుతి పార్కింగ్ స్థలం వద్దకు చేరుకొని హుటాహుటిన 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులది వారిది మహబూబాబాద్ జిల్లా కావడంతో వరంగల్‌లోని ఆసుపత్రికి బంధువులు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

పాస్‌పోర్ట్ పోయినది
బూరగడ్డజ్యోతి W/o ఉపేందర్, R/o ఇ.నెం. 1-7-1550, శ్రీనివాస నగర్ కాలనీ, బాలసముద్రం, హన్మకొండ. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్‌నెం. F9564073 గలది, నేను తేది. 24-11-2024, ఉ॥ గం. 11.30 లకు హన్మకొండ నుండి హైదరాబాద్‌కు వెళ్లేక్రమంలో పోయినది. ఎంత వెతికనను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు సంప్ర:
Call: 9704751228

PLOT FOR SALE

★ఇంటి స్థలం యాదగిరిగుట్టకి 1 కి.మీ., వరంగల్ హైవేకి 3 కి.మీ., రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి అతి దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మబడును. B.T. Road Face... ఈరోజే ఇల్లు/కాటేజ్/గెస్ట్‌హౌస్ కట్టుకోవచ్చు. LRS కలదు. Cont: 6300765739.
NT-329217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జిల్లాలో హాజరుకానున్న 9,317 మంది విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో జరుగనున్నాయి. ఈ పరీక్షల కోసం అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని రెవెన్యూ, పోలీస్, విద్యా శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షల ఏర్పాట్లు, సౌకర్యాలపై సమావేశాలు నిర్వహించారు. జిల్లాలోని 18 మండలాల్లో మొత్తం 9,317 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. అందులో ప్రథమ సంవత్సరంలో 4,395 మంది, ద్వితీయ సంవత్సరంలో 4,922 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అన్ని మండల కేంద్రాల్లో పరీక్ష సెంటర్లు ఉండే విధంగా మొత్తం 20ఇంటర్ పరీక్ష సెంటర్లను అధికారులు సిద్ధం చేశారు. ప్రతి పరీక్ష సెంటర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పరీక్ష హాల్‌లో డ్యూయల్ డెస్కులు ఉండే విధంగా ఏర్పాటు చేశారు. వెంటి లేషన్ సౌకర్యం ఉంటే విధంగా చర్యలు తీసుకున్నారు. నిరంతరం విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 285మంది పరీక్షలకు ఇన్విజిలేటర్లను, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీంలను, 20చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను సిద్ధం చేశారు.

పరీక్ష కేంద్రం వద్ద సౌకర్యాలను పరిశీలిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు

పరీక్ష సెంటర్ల వద్ద పటిష్ట భద్రత..

నేటి నుంచి ఈ నెల 22వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న అన్ని సెంటర్ల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

తొర్రూరు, మార్చి 4 : తొర్రూరు డివిజన్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహిణకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీవో గణేశ్ తెలిపారు. మంగళవారం ఆయన తొర్రూరు డివిజన్‌లోని మూడు ప్రధాన ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సమత కళాశాల పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను నియమించామన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఈ మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 796మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీ శ్రీనివాస్, ఎస్సై గొల్లమూడి ఉపేందర్, ఆర్ ఐ సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ నీళ్లు వచ్చేలా చూస్తాం..

- ఎండిన పొలాలను పరిశీలించిన ఏవో
- 'నమస్తే తెలంగాణ'కు స్పందన

నర్సింహులపేట, మార్చి 4 : నర్సింహపురం బంజర, గ్రామ పరిధిలోని వర్ధరాజులకుంట ఎండిపోయి, కాలువ నీళ్లు రాక వరి పొలాలు ఎండిపోతున్న విషయమై 'పంట చేతికొచ్చేనా?' శీర్షికన గత నెల23న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు మంగళవారం లాలితండా, చింతల్‌తండా, పత్నితండా శివారులో ఎండిపోతున్న వరి పంటలను ఏవో వినయ్‌కుమార్ పరిశీలించారు. వర్ధరాజులకుంట పూర్తిగా ఎండిపోవడంతోపాటు ఎస్సారెస్పీ నీళ్లు రావడం లేదని, వరి పొలాలు నెర్రలుబారుతున్నాయని ఏవోకు రైతులు చూపించారు. ఏప్రిల్ నెల వరకు, సుమారు ఐదు తడులు పొలాలకు నీళ్లు అవసరం ఉన్నదని కాలువ నీళ్లు వచ్చేలా డీఏవో దృష్టికి తీసుకెళ్తానని, అలాగే ఉన్నతాధికారులు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇస్తామని చెప్పారు.

ఎండిపోయిన వరిని పరిశీలిస్తున్న ఏవో

సీతారాంపురంలో కృత్యమేళా

మరిపెడ, మార్చి 4 : సీతారాంపురం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు కృత్యాధార బోధన చేయాలని పాఠశాల సముదాయ హెచ్ఎం రామచంద్రు అన్నారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలోని సీతారాంపురం పాఠశాలలో కృత్యమేళను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామచంద్రు మాట్లాడుతూ కృత్యాలుతో బోధిస్తే విద్యార్థులు ఆసక్తిగా విద్య అభ్యసిస్తారని అన్నారు. ఖర్చు లేకుండా ప్రకృతిలో దొరికే వనరులను ఉపయోగించుకొని బోధించాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ గుగులోత్ అర్జున్‌నాయక్, అబ్బూరి సునీల్‌కుమార్, లింగాల మహేశ్‌గౌడ్, మంగీలాల్, వెంకటేశ్వరరావు, నర్సింహ, విజయ్‌కుమార్, కవిత, రేణుక, ఝాన్సీ, రామ్మూర్తి, సీఆర్పీ జానకీరామ్ పాల్గొన్నారు.

జీరో విద్యుత్ ప్రమాదాలే లక్ష్యం

'పొలం బాట'లో విద్యుత్ అధికారులు

కొత్తగూడ, మార్చి 4 : జీరో విద్యుత్ ప్రమాదాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ నరేశ్ అన్నారు. రైతులకు మెరుగైన, ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 185 పొలం బాట కార్యక్రమాలు చేపట్టి పలు సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా 1912కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్య తీసుకోవాలి

నర్సింహులపేట, మార్చి 4 : జీపీ భవన నిర్మాణం అధికారుల అనుమతి, జీపీ వార్డు సభ్యుల తీర్మానం ప్రకారమే చేయనున్నట్లు మాజీ సర్పంచ్ బాధావత్ సరోజ తెలిపారు. కొందరు కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వారిపై చర్య తీసుకోవాలని మంగళవారం ఆమె ఎంపీడీవో యాకయ్యకు వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోల్‌బోడ్క తండా జీపీ భవన నిర్మాణం కోసం అధికారులు, వార్డు సభ్యుల తీర్మానం మేరకు ప్రజల అనుమతిలో ధన్‌సింగ్ తండాలో చేసినట్లు తెలిపారు. భవనాన్ని జనవరి 2024న అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక తప్పడు వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలన్నారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

నెల్లికుదురు, మార్చి 4 : అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని తహసీల్దార్ కొడిచింతల రాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీరాజ్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు, మిషన్ భగీరథ శాఖ అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభంకానున్న నేపథ్యంలో మసీదుల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ సాగుకు ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా సాగు నీరు అందేలా చూడాలన్నారు. ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. కార్యకక్రమంలో ఎంపీడీవో బాలరాజు, డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి, మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, ఎంపీవో పద్మ, ఎస్సై చిర్ర రమేశ్ బాబు పాల్గొన్నారు.

పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, మార్చి 4 : పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లో పోలీస్ సిబ్బందితో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖలో పని చేసే ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బందికి ఎదురయ్యే సమస్యలు అడిగి తెలుకున్నారు. డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

తొర్రూరు, మార్చి 4 : మండలంలోని మడిపల్లి గ్రామ శివారులోని సోమారపు కుంట తండా సమీపంలో బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నెల్లికుదురు మండలం హనుమంతు తండాకు చెందిన గుగులోత్ కిషన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 సహాయంతో కిషన్‌ను మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

ప్రముఖుల నివాళి

ఇనుగుర్తి, మార్చి 4 : మండలంలోని చిన్నముప్పారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కాలేరు నరహరి(74)అనారోగ్యంతో సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవి త, ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు నరహ రి పార్థివదేహానికి మంగళవారం పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఆయన భార్య అ రుణ, కుమారుడు మురళీని పరామర్శించి పా ర్టీ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉం టుందని వారికి ధైర్యమిచ్చారు. నరహరి మర ణం పార్టీకి, గ్రామానికి తీరనిలోటని వారు అన్నారు. పార్టీకి నరహరి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. వారి వెంట నెల్లికుదురు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పరిపాటి వెంకట్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు నామాల మహేశ్, పీఏసీఎస్ చైర్మన్ గుండా వెంకన్న, రైతు కోఆర్డినేటర్ రాయిలి ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ దర్శనం భిక్షపతి, శేఖర్, గంగాధర్, సుధాకర్, సురేందర్ ఉన్నారు.

నరహరి పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కవిత, తక్కళ్లపల్లి రవీందర్‌రావు

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

మరిపెడ/నెల్లికుదురు/పెద్దవంగర/ఇనుగుర్తి, మార్చి 4 : స్వయంపాలన దినోత్సవాన్ని విద్యార్థులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మరిపెడ మండలంలోని వీరారం ప్రభుత్వ పాఠశాలలో, నెల్లికుదురు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో, పెద్దవంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. మరిపెడలో హెచ్ఎం లక్ష్మీ నిర్మల, ఉపాధ్యాయులు మధు, ఎం రవి, జానకి, వెంకట్, అనిల్‌కుమార్, వెంకట్, మధు, బాబు పాల్గొన్నారు. నెల్లికుదురులో హెచ్ఎం రవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పీ మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెద్దవంగరలో ఎంఈవో బీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలింగం, తఖీ పాషా, గౌరీశంకర్, రమేశ్, సదయ్య, శ్రీధర్, ముఖేశ్, అంజ య్య, సారయ్య, సత్యం, ప్రభాకర్, కరుణ, సువర్ణ, హైమ పాల్గొన్నారు. ఇనుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం అమ్మ యాకయ్య పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

బాధితుల వేడుకోలు

అక్రమంగా వారసత్వ రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలను చూపుతున్న బాధిత మహిళలు

పెద్దవంగర, మార్చి 4 : అక్రమంగా వారసత్వ భూమిని మరో వ్యక్తికి అధికారులు రిజిస్ట్రేషన్ చేసిన ఘటన మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాల్లోకి వెళితే.. మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన బొమ్మిడి నారాయణరెడ్డి కొన్నేళ్ల క్రితం చనిపోయాడు. అలాగే నారాయణరెడ్డి భార్య సైతం చనిపోయింది. బొమ్మిడి నారాయణరెడ్డికి నలుగురు కూతుళ్లతోపాటు ఒక కుమారుడు సంతానం కాగా వారిలో కుమారుడు అనారోగ్యంతో చనిపోయాడు. నారాయణరెడ్డి పేర ఉన్న 1.28ఎకరాల భూమిని గ్రామానికి చెందిన పెరుగు యాదిరెడ్డి తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తి అని, ఆయన అల్లుడు అని వారసత్వంగా 2023లో అక్రమంగా తప్పుడు పత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నారాయణరెడ్డి కూతుళ్లు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కొన్ని రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, వెంటనే రద్దు చేయాలని అధికారులను కోరారు. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా వారసత్వంగా రిజిస్ట్రేషన్ జరిగింది వాస్తవమేనని.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు నారాయణరెడ్డి కూతుళ్లు తెలిపారు.

ముగ్గురికి ఆరు నెలలు జైలు

ఒక్కొక్కరి రూ.వేయి చొప్పున జరిమానా

డోర్నకల్ , మార్చి 4 : ముగ్గురు వ్యక్తులు కలిసి భూమి విషయంలో ఒకరిని కొట్టిన నిందితులకు మహబూబాబాద్ కోర్టులో మంగళవారం ఆరు నెలలు జైలు, ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. బోడ మంజా తండాకు చెందిన బొడ సాములు భూమి జూలై 6, 2019న సర్వే చేయిస్తుండగా, అదే గ్రామానికి చెందిన బోడ మల్సూర్, బోడ వీరన్న, బోడ జగ్నలు మరికొందరితో కలిసి భూమి విషయంలో సదరు సాములు కుమారుడు బోడ అనిల్, అన్న కుమారుడు బోడ రాములుపై దాడి చేసి కొట్టారు. బాధితుడు బోడ సాములు ఫిర్యాదు మేరకు అప్పటి హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ఘటన స్థలాన్ని పరిశీలించి, సాక్షులను విచారించి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏడీడీఎల్ జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ టీ తిరుపతి వాదోపవాదనలు విన్న తర్వాత నిందితులు బోడ మల్సూర్, బోడ వీరన్న, బోడ జగ్నకు ఆరు నెలలు జైలు, ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు.

ఈ నెల 6న ఉచిత గుండె పరీక్షల శిబిరం

తొర్రూరు, మార్చి 4 : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సహకారంతో ఈ నెల 6న ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తొర్రూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చీదురాల నవీన్‌కుమార్ తెలిపారు. ఉదయం 8నుంచి తొర్రూరులోని లయన్స్ భవన్, పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శిబిరంలో గుండె సంబంధిత ఆరోగ్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో ఈసీజీ, 2డీ ఎకో (డాక్టర్ సూచన మేరకు), బీపీ, ఆర్ బీ షుగర్, పల్స్, బరువు వంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. శశిపరిగిలి తమ సేవలను అందించనున్నారు.

పెట్టుబడి వచ్చేనా?

- ఎండుతున్న మక్కజొన్న..
- ఆందోళనలో అన్నదాత

నర్సింహులపేట, మార్చి 4 : ఎన్నో ఆశలతో మక్కజొన్న సాగు చేసిన రైతులకు నిరాశే మిగుతున్నాది. మార్చి మొదట్లోనే భూగర్భ జలాలు అడుగంటడంతో సాగునీరు అందక పంట ఎండుతున్నది. పంట చేతికి వచ్చే సమయంలో నీరు లేక కంకులు గింజలు రాకపోవడంతోపాటు చిన్నవిగా రావడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

బోర్లు వేసినా నీళ్లు రావడం లేదని, చేసేదేమీ లేక బావిల్లో ఇటాచ్ యంత్రానికి గంటకు రూ.4వేలు వెచ్చించి పూడిక తీయించిరా ఫలితం లేదని వాపోతున్నారు. రైతుబంధు రాక, రుణమాఫీ కాక, పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా కట్టాలో తెలియడం లేదని ఆందోళనకు గురవుతున్నారు.

బావిలో పూడిక తీస్తున్న ఇటాచ్

పెట్టిన పెట్టుబడి వచ్చేలా లేదు : గుగులోత్ కాలు, రూప్లాతండా

నాలుగు ఎకరాల్లో మక్కజొన్న, రెండెకరాల్లో వరి పంట వేసిన. నీళ్లు లేక మక్కజొన్న ఎండిపోతున్నది. పొలం నెర్రలు బారుతున్నది. నాలుగు ఎకరాల సాగుకు రూ.2లక్షల వరకు పెట్టుబడి పెట్టిన. రూ.50వేలు కూడా వచ్చేటట్లు లేదు. ఇప్పటికీ రుణమాఫీ కాలేదు.. రైతు బంధు రాలేదు.. రూ.50వేలు పెట్టి బోరు వేసినా నీళ్లు రాలేదు. ఇప్పుడు బావిలో పూడికతోపాటు లోతు తవ్వించేందుకు ఇటాచ్ గంటకు రూ. 4వేల చొప్పున తీసుక వచ్చినా పంట పండే అవకాశం లేదు.

మహబూబాబాద్ నెహ్రూసెంటర్‌లో సంబురాలు చేస్తున్న పీఆర్టీయూ నాయకులు

ఎమ్మెల్సీగా పింగిళి శ్రీపాల్‌రెడ్డి గెలుపుపై హర్షం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 4 : గత నెల 27న జరిగిన వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించడంపై పీఆర్టీయూ నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు తినిపించి సంబురాలు జరుపుకున్నారు. విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి పటాకులు కాల్చార